# ధ్రువం జన్మ మృతస్య చ

## డాక్టర్ గంటి శ్రీరామ చంద్రమూర్తి

ఆపరేషన్ థియేటర్ ఎదురుగా ఉన్న బెంచి మీద కూర్చొని నిర్లిప్తంగా, నిర్వేదంగా, నిర్వికారంగా, నిశ్చలంగా ఆ తలుపుల కేసి చూస్తూండి పోయాను...

భరించలేని బాధ తర్వాత కలిగే స్థితి అది.

గొంతులో ఏదో అడ్డుపడినట్లు, గుండెలో పెద్ద బరువు ఉన్నట్లు అనిపించిన తర్వాత మనసు దూదిపింజలా అయిపోతుండక పోలు.

వచ్చేపోయే డాక్టర్లతోటి, సిస్టర్లతోటి థియేటర్ తలుపులు మూసుకుంటూ తెరుచుకుంటూ పెనుగాలికి ఊగే వృక్షంలా ఉంది

నేను అక్కడ కూర్చొని కొన్ని గంటలయింది.... అక్కడినుంచి లేచి వెళ్ళ బుద్ధి కావడంలేదు...

ఎక్కడనించో సన్నగా స్పిరిట్ వాసన ముక్కుకి తగిలి మెల్లగా మెలమెల్లిగా నన్ను జ్ఞాపకాల తెర వెనక్కి తీసుకెళ్ళింది

ఆపరేషన్ థియేటర్‌లో ఉన్నది నా జెన్నీ జెన్నీ .. జెన్నీఫర్...

పదేళ్ళ క్రితం జెన్నీతో నా పరిచయం....

కదలలేని పరిస్థితి అది.

'భగవాన్' అప్రయత్నంగా నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి

ఏం చేయాలో తోచని స్థితి అది. అందుకే నిస్పృహాయంగా ఆ భగవంతుడిని వేడుకోసాగాను... ఆ బాధ అంతకంతకీ ఎక్కువ అవుతోంది నెప్పి భరించలేక అటూ ఇటూ పొర్లసాగను

అప్పుడు కనిపించింది బల్లమీద టెలిఫోన్. అతి ప్రయత్నంమీద మంచం మీదుగా పైపైకి జరిగి చేయిచాచి ఫోన్ అందుకున్నాను. ఆ బాధకి మెదడు పనిచేయడం మానేసింది.... ఆ స్థితిలో అన్నయ్యా ఆఫీస్‌కి ఫోన్ చేద్దామని నా ప్రయత్నం ఒక్కో నెంబర్ డయల్ చేస్తూంటే విపరీతంగా చెమటలుపట్టి చేతులు వణకసాగాయి.

'హలో' అవతలి కంఠం క్షణంపాటు నా బాధని తుడిచేసింది... ఎంత ప్రయత్నం చేసినా నా కంఠం పెగలట్లేదు.

'హలో....లారెన్స్ మేయర్ ....'

**జెన్నీ నాకు బ్రతుకునేకాదు జీవితాన్ని యిచ్చింది ఆమె అందాన్ని మించింది ఆమె ఆత్మ సౌందర్యం. ఆమె ఏనాడు పరుషంగా మాట్లాడి ఎరగదు పిల్లవాడు అల్లరిచేసినప్పుడు నేను చిరాకుపడితే నవ్వి అవతలకి తీసుకెళ్ళిపోయేది వాడిని. నేను విసుక్కున్నప్పుడు సౌమ్యంగా ఉండేది**

గాఢ నిద్రనించి హఠాత్తుగా మెలకువ వచ్చింది నాకు ఉలిక్కిపడి లేచి కూర్చోబోయాను. సాధ్యంకాలేదు.

వెల్లకిలా పడుకొని ఉన్నాను నేను గుండెల మీద ఎవరో కూర్చొన్న భావన.... ఒళ్ళంతా ఏదో రకమైన బాధ...ముఖంనిండా చెమటలు పట్టింది. కడుపులో తిప్పి వికారం మొదలై వాంతి వచ్చినట్టుగా అవుతోంది. ఎడమచేయి అంతా వేడిగా నెలో మండినట్లు భగభగా మండసాగింది... గుండెల్లో విపరీతమైనపోటు

"హలో ...హలో" అవతలి కంఠం మెల్లిగా ఫోన్ పెట్టేసే ధ్వనిని సూచిస్తోంది.

క్షణంపాటు కళ్ళు మూసుకొని బాధని పళ్ళ బిగువుని అణుచుకొన్నాను.

"హె... హెల్ప్...." ఆ రెండక్షరాలు నా నోట్లోంచి వచ్చేసరికి నా కళ్ళకి ఆకాశం అంచులు కనిపించాయి.

"హలో ఎవరు మీరు ?.... ఎక్కడినించి మాట్లాడుకున్నారు -"

అవతలి కంఠం ఆదుర్దాగా ఉంది ఈసారి. నా కంఠంలోంచి మాటలు రావడంలేదు ...

"హలో... హలో" ఆమె ఈసారి కంగారుగా అంది.

"హెల్ప్ ..." ఆ శబ్దం తప్ప మరేది పలకలేకపోతున్నాను నేను—

"చూడండి ..." రెండు క్షణాల తర్వాత మాట్లాడిన ఆమె ఈసారి చాలా కంట్రోల్‌లో ఉంది....

"మీరు మాట్లాడలేకపోతున్నారు... కనక అవునన్నదానికి ఒకసారి ... కాదన్నదానికి రెండుసార్లు శబ్దం చేయండి అర్థమైంది కదూ"

బదులుగా నా చెయి టేబిల్ అంచుని తగిలింది "టక్" "మీరు ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నారు ... మీ యింటో ఎవరైనా దొంగ - జొరబడ్డారా ?" ఆమె గొంతు తగ్గించి రహస్యంగా అడిగింది.

"టక్ .. టక్" రెండుసార్లు శబ్దం చేసాను

"అగ్నిప్రమాదమా ?"

"టక్... టక్" బాధ అంతకంతకీ ఎక్కువవుతోంది

"మెడికల్ ప్రాబ్లమ్ ?"

"టక్" క్షణంపాటు హాయిగాఫీలయ్యాను

అవతల మరోక్షణం మౌనం ... "సరే మీ నెంబర్ శబ్దం ద్వారా తెలియచేయండి ... ఒకటికి ఒకసారి ... రెండుకి రెండుసార్లు అలా.." అవతలి కంఠం ఈసారి ఆజ్ఞాపిస్తున్నట్లుగా ఉంది ...

"6 ... ఆరుసార్లుకొట్టి క్షణం ఆగాను.

'ఆరు' అవతలినించి ఆమె పలికింది.


6 ... 7 .. 8 ... 4"

ఆఖరినెంబర్ కొడుతూంటే ప్రాణాలు జివ్వున తోడేసినట్లు అయింది... అంతవరకు బిగపట్టిన బాధ ఉప్పెనలా ఒక్కసారి ముంచేసింది. చేతులోంచి రిసీవర్ జారి కింద పడింది.... దాన్ని అందుకోబోయి మంచం మీదనుండి జారికిందపడ్డాను....

ఆ తరువాత ఏంజరిగిందో నాకు గుర్తులేదు

* * *

కళ్ళుతెరిచి చూసేసరికి హాస్పిటల్‌లో ఉన్నాను సన్నగా స్పిరిట్ వాసన ముక్కుపుటాలకి సోకుతోంది. నా బెడ్‌కి కొంచెం దూరంలో స్టూల్‌మీద సిస్టర్ కూర్చొని ఉంది. నాఛాతీమీదుగా ఏవోవైర్లు ఉన్నాయి ... కొద్ది దూరంలో టివిసెట్‌లాటి పరికరము ఉంది.... గదంతా అతి శబ్దంగా ఉంది అయోమయంగా చుట్టూ చూసాను.... నా చుట్టూ అన్నీ బెడ్స్ నిండ ఉన్నాయి.... నాకాలి దగ్గర సన్నగా మంట మొదలైంది... కాలి నరం ద్వారా




గ్లూకోజ్ ఎక్కిస్తున్నారు....

అప్పుడు వినిపించింది అన్నయ్య కంఠం "ఎలా ఉంది?" ఏం చెప్పను.. నవ్వి ఊరు కొన్నాను

తలవైపు టేబిల్ మీదనించి తెల్లని గులాబీలు కలిపి ఒక విధమైన సువాసన వెదజల్లుతున్నాయి. అప్రయత్నంగా చేయిచాచి వాటిని అందుకోబోయాను హైదరాబాద్‌లో అవి చాలా అరుదైన విషయం. ఎవరు పంపి ఉంటారు?

అన్నయ్య వారింపుగా చూసి లేచివచ్చి నా చేతికి ఆ పూలగుత్తి అందించాడు. దానితో పాటు ఒక గులాబీరంగు కాగితం ఉంది అందులో "మృత్యువుతో ధైర్యంగా పోరాడిన స్నేహితుడికి—

అభిమానంతో

జెన్నీ"

అని వుంది.

ప్రశ్నార్థకంగా చూస్తున్న నాతో అన్నాడు అన్నయ్య

'అదే ...నువ్వు ఫోన్ చేసిన రాంగ్ నెంబర్ ...ఆమె వల్లే నువ్వు బ్రతికి బయటపడింది'.

బాబ్డ్ హెయిర్ .... బ్రౌన్ గౌన్ బాలమ్మగారు. అంత నీరసంలోనూ జెన్నీ అనే ఆమె రూపం ఊహించుకొని చిరునవ్వు నవ్వాను.

"హలో..."

సన్నగా పొడుగ్గా ఉంది ఆమె ఆమె జడ ఒత్తుగా పొడుగ్గా ఉండి వీపు మధ్యగా అటు ఇటూ ఊగుతోంది. ఆమెకి మాట్లాడుతూ తలెగరేసే విచిత్రమైన అలవాటుంది. తెల్లగా ఉంది ఆమె సృష్టిలోని అందం అంతా పేర్చి కూర్చి ఆమెను సృష్టించాడు సృష్టికర్త. నేనూహించిన రూపానికి ఈమెకి ఎక్కడా పోలిక లేదు. కుతూహలంగా చూస్తున్న నాకేసి చిరునవ్వుతో చూసింది ఆమె.

'నా పేరు జెన్నీ'

అప్రయత్నంగా నేను మందహాసం చేసాను

ఆమె చనువుగా మంచం కింద స్టూల్ లాక్కొని కూర్చుంది.

దూరంగా డాక్టర్ స్టూడెంట్స్‌కి పేషంట్‌ని చూపిస్తున్నాడు వార్డ్ అంతా అతి నిశబ్దంగా ఉంది. ఆ నిశబ్దంలో జెన్నీ మెల్లగా మాట్లాడుతోంది. చిరుగాలికి చిగురు చేసే శబ్దంలా గాలి వీచినప్పుడు రాత్రిపూట నైట్ క్వీన్ పరిమళంగా మృదుమధురంగా ఉంది ఆ గొంతు.

'నేను లంచ్‌కి వెడదామనుకుంటూండగా వచ్చింది మీ ఫోన్. ముందు ఎవరో కొంటె వెధవలనుకొన్నాను ...కాని ఫోన్‌లో మీరు శ్వాస తీసుకునే పద్ధతి పట్టి మీరు ప్రమాదంలో ఉన్నారని ఊహించాను....

చిన్నప్పుడు చదివిన డిటెక్టివ్ సాహిత్యం ఆ చిన్న ప్రయోగాన్ని జరిపించింది

మీ టెలిఫోన్ నెంబర్‌తో ఎక్స్ఛేంజ్‌కి ఫోన్ చేసి అంబులెన్స్ పంపమన్నాను.

ఆమె మాటలు వినిపించడం మానేసాయి. ఆ తరువాత సంగతి నాకు తెలుసు

ఈ వయసులో రానిది ఏ వయసులోను రాకూడనిది "హార్ట్ ఎటాక్" అదే వచ్చింది నాకు.

ఇరవై నాలుగేళ్ళకే అందరూ ముచ్చటగా పిలిచే "స్ట్రోక్" వాత పడ్డాను నేను

ఫలితం ఆసుపత్రిలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చబడ్డాను

ఆరువారాలు ఎక్కడికీ కదలొద్దు. సిగరెట్, తాగుడు వీటికి స్వస్తి.

కొవ్వు పదార్థాలకి గుడ్‌బై....

అతిగా ఆలోచించకూడదు....

రెగ్యులర్‌గా చెక్ చేయించుకోవాలి

చేయవలసిన లిస్ట్ చాలా పెద్దది.... కాని ....

కానీ జీవితం .... చాలా చిన్నది.

"వస్తా..." జెన్నీ లేచి నిలబడడంతో ఉలిక్కిపడ్డాను.

"ఐయామ్ సారీ" నా పెదవులు అస్పష్టంగా కదిలాయి

ఆమె ముందుకి వంగి అనునయంగా అంది "ప్లీజ్ డోంట్ బి ... నేను అర్థం చేసుకోగలను అయినా ప్రవాహంలో పడి కొట్టుకుపోతే ఏముంది.... ఎదిరించి నిలబడటంలోనే ఉంది ఆనందం"

నాకా మాటలు అర్థం అయే లోపల ఆమె అక్కడ లేదు.

అలా మొదలైన పరిచయం ఆరువారాలు గడిచేసరికి ఓ "ఇది"గా ఆరు నెలలు దాటేసరికి నేను జెన్నీని విడిచి ఉండలేని "స్థితి"గా మారింది.

నేను ఆమెని వివాహం చేసుకుంటాననేసరికి అమ్మ నిశబ్దంగా పక్కగదిలోకి వెళ్ళిపోయింది. నాన్న ఒకటే మాట అన్నాడు. "బాగా ఆలోచించుకో" అని అన్నయ్య ఏం మాట్లాడలేదు.

అందరి భావం ఒకటే జెన్నీని నేను వివాహం చేసుకుంటే ...నాకు వాళ్ళతో సంబంధం ఉండదు.

రిజిస్ట్రార్ ఆఫీస్‌లో వివాహం చేసుకొని

మేము యింటికి వచ్చేసరికి గేటు తాళంవేసి ఉంది. వీధి తలుపులు తీసే ఉన్నాయి. కాని గేటు తాళం తీసే ప్రయత్నం పెద్దవాళ్ళు చేయలేదు.... చిన్నవాళ్ళకి ధైర్యం చాలలేదు.

మౌనంగా బయటికి నడిచాం యిద్దరం.

* * *

"చికెన్ తినని బ్రతుకు ఏం బ్రతుకు?

"బీర్ ఉప్పు చేయని లైఫ్‌లో థ్రిల్ ఏది?"

లైఫ్ ఈజ్ టు ఎంజాయ్...."

అదీ పెళ్ళి కాకముందు నా దృక్పధం. పెళ్ళయేసరికి నాకు తెలీకుండానే నాలో మార్పు మొదలైంది బిడ్డ తండ్రి నయేటప్పటికి నా పూర్వపు రోజులు పూర్తిగా మరిచిపోయాను.

కారణం ఒకటే. జెన్నీ నాకు బ్రతుకునే కాదు. జీవితాన్ని యిచ్చింది. ఆమె అందాన్ని మించింది. ఆమె ఆత్మ సౌందర్యం. ఆమె ఏనాడు పరుషంగా మాటాడి ఎరగదు. పిల్లవాడు అల్లరి చేసినప్పుడు నేను చిరాకు పడితే నవ్వి అవతలకి తీసుకెళ్ళిపోయేవాడివి. నేను విసుక్కున్నప్పుడు తను అతి సౌమ్యంగా ఉండేది. ఆమె ఔన్నత్యంముందు నేను సిగ్గుతో చితికిపోయేవాడివి.

తాజ్‌మహల్ చూస్తూ పెళ్ళయిన కొత్తలో ఆమె ఒక మాట అంది.

"అదృష్టవంతురాలు ముంతాజ్"

నేను నవ్వి ఆమెని దగ్గిరి తీసుకున్నను.

"ప్రపంచంలో షాజహాన్‌లు చాలామంది ఉన్నారోయ్ కానీ పెదవడి చేతిలో పైసా లేక కావి లేకపోతే ఈపాటికి లక్ష తాజ్‌మహల్‌లు ఉండేవి"

జెన్నీ నవ్వలేదు గంభీరంగా అంది.

"అది కాదు రవి. ఆమె చనిపోయినా ఆమె జ్ఞాపకార్థం కట్టించిన ఈ భవనం ఎన్ని మనసులకి ఆహ్లాదం కలిగిస్తోంది.

ఆవు పాలు యిస్తుంది. చెట్టు నీడని యిస్తుంది. ప్రతి జీవి మనిషికి సాధ్యమైనంత వరకు ఉపయోగపడుతుంది.

"కాని మనిషి...."

చిన్నగా నవ్వింది ఆమె "మనం మహాత్ములం కానవసరంలేదు రవి బ్రతికినంత కాలం వీలైనంతవరకు మన ధర్మం మనం నిర్వర్తించి యితరులకి కష్టం కలుగకుండా చేస్తే అదీ గొప్పే ..."

ఏంటోయ్ ఉపన్యాసం దంచేస్తున్నావ్..."

నా మాటలు ఆమె లక్ష్యపెట్టలేదు. తన్మయత్వంతో చెప్పుకుపోసాగింది.

"మనుషుల్లో మూడు రకాలు రవి వారి ధర్మం వారు నిర్వర్తించుకొని ఇతరులని పట్టించుకోనివారు. ఇతరులకు వీలైనంత సహాయం చేసేవారు కొందరు. కాని కేవలం ఇతరులకోసం జీవించేవారు మూడో రకం. మహాత్ములంటే వాళ్ళేకదా...."

మేము ఇంటికి వచ్చిన తర్వాత కూడా ఆమె మాటలు నా చెవిలో గింగురుమంటూ౦డి పోయాయి

* * *

ఆమె ఏనాడూ చర్చికి వెళ్ళలేదు. నేను గుడికి రమ్మని బలవంతం చేయలేదు.

ఎప్పుడైనా దేవుడి ప్రసక్తి వస్తే చిన్నగా నవ్వేసి, ఆ తరువాత మెల్లిగా అనేది—

"కనపడని ఆ శక్తిమీద నాకు నమ్మకం లేదు రవి కనిపించే మనుషుల్లో తప్ప. మహాత్ములు ఎక్కడో లేరు మనుషుల్లో తప్ప పూజ్యత, పవిత్రత, దివ్యత—ఈ భావాలన్నిటినీ మనం కనిపించని ఆ దేవుడికి అంటగడతాం. మంచి బొమ్మలు చెక్కే శిల్పి. అందమయిన చిత్రాలు గీసే చిత్రకారుడు—అంతెందుకు తనకి


పూనకం

"మీ ఆయనకు ఆంజనేయస్వామి పూనతారట.... నిజమేనా?" అడిగింది గిరిజ వనజని.

"నిజమే...." అంది వనజ.

"అపుడేం చేస్తారు?" అడిగింది గిరిజ.

"నా తలలో పేలు చూస్తూంటారు" చెప్పింది వనజ.

—బి. వేణు (గుత్తి)

సంబంధించిన ప్రతి విషయంలో నూ శిఖరాగ్రం చేరుకొనే ప్రతి మనిషిలో నూ నాకు దేవుడు కనిపిస్తాడు. వారి నైపుణ్యత చూసినప్పుడు నాకు అవే భావాలు కలుగుతాయి ..."

నాకు ఆమె మాటలు అర్థమయీ అవకుండా ఉండేవి. ఓసారి పునర్జన్మ గురించి ప్రస్తావన వచ్చినప్పుడు గంభీరంగా అంది—

"నాకీ జన్మలూ అవీ తెలీవు చెడు చేస్తే హీనమైన జన్మ. మంచి చేస్తే ...."

క్షణం ఆగింది.

"అవంతా నాకు తెలీదు రవీ! నాకు తెలిసిందల్లా ఒకటే. ఎవరో చెప్పింది 'I pass this way. But once so let me do all the good I can...' బ్రతికినంతకాలం నలుగురికి ఉపయోగపడటం గొప్పే. కానీ చచ్చిపోయిన తర్వాత కూడా ...."

నేను మృదువుగా ఆమె నోరు మూసేశాను.

* * *

భుజాలు ఎవరో కుదిపినట్లవడంతో ఉలిక్కి పడి కళ్ళు తెరిచాను. ఎదురుగా డాక్టర్ సురేష్ నిలబడి వున్నాడు.

క్షణంసేపు ఇద్దరం ఏమీ మాట్లాడలేదు. తరువాత అతను గొంతు సవరించుకొన్నాడు.

"బొంబేనుండి డాక్టర్ దేష్‌పాండే ఎప్పుడు వచ్చారు?"


డాక్టర్ దేష్‌పాండే కిడ్నీ స్పెషలిస్ట్ అరగంటక్రితం కలకత్తానుంచి హార్ట్ స్పెషలిస్ట్ డా॥ గోఖలే వచ్చారు

రోజులాగే రెండురోజుల క్రితం ఆఫీస్‌కి వెళ్ళాను మధ్యాహ్నము ఫోన్ వచ్చింది అర్జంట్‌గా ఇంటికి రమ్మని.

ఇంటికి వచ్చేసరికి ఇంటినిండా జనం నన్ను చూసి వలి గెత్తుకుంటూ వచ్చిన ఎదురింటావిడ మెల్లగా అసలు విషయం చెప్పం

జంప్....

—శేఖర్



జెన్నీ మధ్యాహ్నము వాళ్ళ నాన్నదగ్గరికి వెడదామని కారు తీసుకొని బయల్దేరిం . దారిలో లారీ గుద్దేసింది.

హాస్పిటల్‌కి ఏ స్థితిలో చేరుకున్నానో నాకే తెలీదు నేను వచ్చేసరికి ఆమె డీప్ కోమాలోకి వెళ్ళిపోయింది నేను తెరుకొనేసరికి నాలుగు గంటలు పట్టింది.

చేయవలసిందంతా డాక్టర్ సురేష్‌కి చెప్పేశాను

ఫలితం ...

భారతదేశంలో ప్రముఖ సర్జన్స్ అందరూ ఇప్పుడు ఈ ఆసుపత్రిలో ఉన్నారు.

బహుశా చరిత్రలో మొదటిసారి జెన్నీమీద దాదాపు ముప్పైమంది పేరుమోసిన డాక్టర్లు ఇరవై గంటలక్రితంనించి ఆపరేషన్ చేస్తున్నారు

ఒకరు గుండెమీద ... మరొకరు కాలేయం మీద వేరొకరు చర్మంమీద ...

ఒక్కసారిగా గాల్లోకి విసిరివేయబడ్డాను. నేను ఉలిక్కిపడి చూసేసరికి జెన్ని తండ్రి నా కాలర్ పట్టుకొని అచెంపా ఈచెంపా వాయించసాగాడు.

నేను మాట్లాడలేదు ... విడిపించుకొనే ప్రయత్నం చేయలేదు....

"దౌర్భాగ్యుడా యిందుకా దాన్ని నీచేతుల్లో పెట్టింది.... అనుభవిస్తావేరా ... దాన్ని ఖననం కూడా చేయనివ్వవురా నన్ను "

అతను నన్ను వివరుగా కుదిపేస్తున్నాడు. హాస్పిటల్‌లోనివాళ్ళంతా వింతగా మమ్మల్నే చూస్తుండిపోయారు .... అతిప్రయత్నంమీద అతన్ని వారించి విడిపించారు కొందరు ....

అంత విషాదంలోను నాకు నవ్వువచ్చింది.

కొన్నేళ్ళ ఆమెని పెంచాడు నిజమే .. కాని ఆమె మనసు గ్రహించలేదు ...

డాక్టర్ సురేష్ థియేటర్ లోపలికి వెళ్ళిపోయాడు. పదిహేను నిమిషాల తరువాత ఒక నర్సు కొన్ని ఫైళ్ళు లోపలికి తీసుకెళ్ళింది

నాకు తెలుసు వాటిలో ఏముందో... ఎంతో మంది చిన్నా పెద్దా ఆడా మగా అందరి అడ్రెస్‌లు.

నాకు పేర్లు అడ్రెస్‌లు తెలీకపోవచ్చు కానీ వాళ్ళ అవసరం తెలుసు

అరగంట తరువాత డాక్టర్ సురేష్ నాదగ్గరికి వచ్చి భుజంమీద చేయివేసి అస్పష్టంగా గొణిగాడు "ఐయామ్ సారీ ..." ఆ మాటలు వినని క్రితమే నాకు తెలుసు.... ఈ లోకానికి నా జెన్నీ లేదు అతిప్రయత్నంమీద గొంతు పెగల్చుకొన్నాను.

"డోంట్ బి సారీ డాక్టర్ ...."

ఎంత వద్దనుకున్నా కళ్ళలో నీరు గిర్రున తిరిగి బుగ్గలమీద జారింది —

మనసు పదే పదే జెన్నీ జెన్నీ అని గొణుగుతోంది.

* * *

ఈ గుండెలో మంటలు చల్లారడానికి ఎన్ని శ్రావణాలురావాలి ... ఎన్నిఏళ్ళు గడిపితేనేం.... జెన్నీతో గడిపిన కొన్నిక్షణాలు మాత్రమే నాకు గుర్తున్నాయి ... అవి అందించే మధురానుభూతులుకావు నాకు జీవితాన్ని వెళ్ళదీసే ధైర్యాన్నిచ్చేది ... మరొకటుంది.

"డాడీ" ఆరేళ్ళ కిరణ్ పిలుపుకి తలెత్తాను.

"ఏంటాబు ?" చేతిలో పుస్తకాన్ని పక్కన పెట్టి ప్రశ్నార్థకంగా చూసాను

"మమ్మీ ఏది ?" ఆప్రశ్న ఎప్పటికైనా వస్తుందని నాకు తెలుసు. ఎన్నో జవాబులు సిద్ధంచేసి పెట్టుకొన్నాను.

నా దృష్టి ఎదురుగా టేబిల్‌మీదున్న పేపర్ మీద పడింది అప్రయత్నంగా. దాన్ని అందుకొన్నాను .... దానిలో పెద్దఫోటో ఉంది దాన్నిండా జనం....

బాబుని దగ్గిర పిలిచి 'మమ్మీ యిందులో ఉంది బాబు' అన్నాను ...

వాడికి అర్థంకాలేదు.

కాని నిజం....

జెన్నీ ఈ మనుషుల్లోనే ఉంది.

ఆమె గుండె వేరొకరికి అమర్చబడింది ఆమె కళ్ళు యిద్దరికి నేత్రదానం చేసాయి. ఆమె మూత్రపిండాలు బొంబేలో ఉన్న మరో యిద్దరికి అమర్చబడ్డాయి.

వాళ్ళందరు ఎవరో నాకు తెలీదు . తెలియవర్సలేదు. కాని నాకా అవసరం కూడా లేదు.

పునర్జన్మ గురించి నాకు తెలీదు. తెలిసిందల్లా ఒకటే —

ఒక్క జెన్నీ. ఇదే లోకంలో యిన్ని మనుషుల్లో తిరిగి జన్మెత్తింది అని...

వాళ్ళకీ జెన్నీ ఎవరో తెలీదు కాని–

అద్దంలో చూసుకొంటున్నపుడు ఒకరికి వరిగెత్తినప్పుడు గుండెలయగా కొట్టుకొంటున్నపుడు మరొకరికి అందమైన దృశ్యం చూస్తున్నపుడు కొందరికి...

వాళ్ళందరికీ తప్పకుండా ఓ అజ్ఞాత ప్రాణి గుర్తుకు వస్తుంది. వచ్చి తీరుతుంది. వినాశకాలం వెళ్ళదీస్తున్న కొన్ని బ్రతుకులకి ఒక్క జీవితం వెలుగే కాదు .. జీవితాన్ని కూడా యిచ్చింది.

బ్రతుకుమీద ఆశ సన్నగిల్లిన యిన్ని ప్రాణాలకి ఆమె ఒక్క ప్రాణం అడ్డుపడింది. అంతేకాదు ..మావగారు అర్థం చేసుకోకపోతేనేం ....తండ్రి పెనవి విరిస్తేనేం ... అందరిలాగే ఆమె శరీరం క్రిస్టియన్ రైట్స్ ప్రకారం ఖననం చేయబడింది

జాతస్య హి ధ్రువో మృత్యుః'

ఆమె నా అణువు అణువులో వుంది.

నిజమే ...కానీ జెన్నీ 'ధ్రువం జన్మ మృతస్యత ...' అనికూడా నిరూపించింది.

సన్నగా బుగ్గలమీద జారిన కన్నీటిచుక్కని బాబు తన చిన్న చేతులతో తుడవటానికి ప్రయత్నిస్తున్నాడు.

నేను మౌనంగా, గాఢంగా వాడిని గుండెలకిహత్తుకున్నాను.

అంతే....!

*

